www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 26 నవంబర్ 2022

5

చిత్తూరు



ఆర్టీసీ కార్మికుల నిరసన

సూళ్లూరుపేట : డిపో ఎదుట ఎస్‌డబ్ల్యుఎఫ్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. హైర్ బస్సులను ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం పేరిట జరుగుతున్న అన్యాయాలపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జోనల్ జాయింట్ సెక్రటరీ రవి, రీజినల్ ఉపాధ్యక్షులు రమణయ్య, డిపో కార్యదర్శి సాల్మన్ పాల్గొన్నారు.

గందరగోళంగా 'శాశ్వత భూహక్కు'

- జగనన్న పత్రాలతో రైతులు ఆగ్రహం
- భూ విస్తీర్ణంలో భారీగా తేడాలు



ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి యాదమరి మండలం డీకే చెరువు గ్రామానికి చెందిన గుణశేఖర్. ఇతనికి కనతల చెరువు గ్రామం సర్వేనెంబర్37, 48, 49 నందు మొత్తం విస్తీర్ణం 3.11 ఎకరాల భూమి పాత పట్టాదారు పాసుపుస్తకం నందు రెవెన్యూ అధికారుల నమోదు చేసి ఉంది. ఈ భూమిని ఏళ్ల తరబడి సాగు చేసుకుని వ్యవసాయ పనులు చేసుకుంటున్నాడు. అయితే ప్రస్తుతం రి సర్వేలో భాగంగా ఇతనికి జగనన్న వైయస్సార్ శాశ్వత భూహక్కు పత్రం ఇచ్చారు ఇందులో గతంలో నమోదు అయిన భూమి విస్తీర్ణం కన్నా 80 సెంట్లు తక్కువగా నమోదు చేసి ఉంది. అదే సర్వే నెంబర్ లో ప్రస్తుతం 2.26 సెంట్లు తక్కువగా నమోదు చేసి ఉంది.



ఈ ఫోటోలో ఉన్న రైతు పేరు కే.రఘు. ఇతను కనతల చెరువు గ్రామంలో పాత పట్టాదారు పాసుపుస్తకం నందు సర్వే నెంబరు 1.4 ఏ నందు 0 36 సెంట్లు, 1. 22ఏ నందు భూమి ఉంది. మొత్తం విస్తీర్ణం 1. 39 సెంట్లు .రీ సర్వే అనంతరం భూహక్కు పత్రాల్లో నమోదైన వివరాలు పోలిస్తే0.39 సెంట్లు విస్తీర్ణం తక్కువగా నమోదయి ఉన్నది. ప్రస్తుతం 1.4ఎ నందు సున్న 35 సెంట్లు, 22ఎ నందు 0.66 ఇప్పుడు మొత్తం విస్తీర్ణం1.01 నమోదయి ఉన్నది.



ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి పేరు పాండు. కనతలచెరువు రెవిన్యూ గ్రామంలో పాత పట్టాదారు పుస్తకం నందు సర్వేనెంబర్46.1బి నందు 1.26, 19.బి నందు 0.61 మొత్తం రెండు ఎకరాలు భూమి ఉంది. రీ సర్వేలో భాగంగా ప్రస్తుతం భూ హక్కు పుస్తకం నందు 1.87 సెంట్లు భూమిగా నమోదు చేసి ఉంది.


ప్రజాశక్తి - యాదమరి

ఇలా ఒకరు ఇద్దరిదీ కాదు. కనతల చెరువు మోడీపల్లి రెవెన్యూ గ్రామాల్లో ఇచ్చిన 159 మంది రైతుల పట్టాదారు పాస్ పుస్తకాల్లో భూ విస్తీర్ణంలో తేడాలు ఉండడంతో రైతులు రెవెన్యూ సిబ్బందిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి అధికారులు రెవెన్యూ సిబ్బంది మా భూములను సర్వే చేసి మాకు గతంలో ఉన్న పటాదారు పాసుపుస్తకాలు ఉన్న విస్తీర్ణంనే నమోదు చేయాలని రైతులు కోరుతున్నారు.

'జగనన్న శాశ్వత భూహక్కు'ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రోజే, పత్రాలను తీసుకున్న రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. భూ విస్తీర్ణంలో భారీగా తేడాలున్నాయంటూ రెవెన్యూ సిబ్బందిపై మండిపడ్డారు. వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు...భూ రక్షణ పథకం రీ సర్వే మొదటి విడత పూర్తయిన లబ్ధిదారులకు హక్కు పత్రాలను తహశీల్దార్ కార్యాలయంలో పంపిణీ చేశారు. అయితే పట్టాదారు పాసు పుస్తకంలోని విస్తీర్ణం, ప్రస్తుతం నూతనంగా ఇచ్చిన పుస్తకంలో విస్తీర్ణంలో చాలా తేడా ఉండడంతో రైతులు రెవెన్యూ సిబ్బందిని నిలదీశారు.


యాదమరి మండలం కణతల చెరువు రెవిన్యూ నందు 222.1 ఎకరాల విస్తీర్ణం భూమి ఉంది. ఈ గ్రామంలో 139 మంది రైతులు ఉన్నారు. జగనన్న భూ హక్కుపత్రాలు 107 పంపిణీ చేశారు. మోడీ పల్లి రెవిన్యూ గ్రామం నందు 42 మంది రైతులకు భూ హక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ రెవిన్యూ, గ్రామాలను మొదటి విడత రి సర్వే గ్రామాలు గా ఎంపిక చేశారు.సర్వే ఆఫ్ ఇండియా జాతీయ సంస్థ వారి నైపుణ్యంతో ఆధునిక సాంకేతిక రీ సర్వే తో డ్రోన్ కార్స్ రోవర్ వంటి పరికరాలు ఉపయోగించి ప్రతి గ్రామంలో సర్వే టీం లతో భూస్థితి నిజ నిర్ధారణ చేసి సర్వే, రెవిన్యూ రికార్డులు తయారు చేశారు. నేడు ఆ భూములను అనుభవిస్తున్న రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ హక్కు పత్రాల పంపిణీ లో అధిక శాతం రైతులకు విస్తీర్ణం, కొలతల్లో తేడాలు ఉండడంతో రైతులు రెవిన్యూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రైతులు అనుభవిస్తున్న భూ విస్తీర్ణం మేరకే పంపిణీ చేశాం : చిట్టిబాబు, తహశీల్దార్, యాదమరి



పాత, కొత్త పాస్‌బుక్కుల్లో తేడాలు

వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు ఈ సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టాము. డ్రోన్ ఇమేజ్ మేరకు, ఓ ఆర్ ఐ షీట్స్ లో వచ్చే గ్రౌండ్ ట్రూత్ తో స్థితి వారి భూమి విస్తీర్ణం గుర్తించడం జరిగింది. రైతులు వారి అనుభవంలో ఉన్న భూములవిస్తీర్ణం పక్కగా నమోదు చేసి భూహక్కు పత్రాలు ఇవ్వడం జరిగింది. భూ విస్తీర్ణంలో తేడాలు ఉన్న రైతులు మరోసారి పరిశీలించి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం.



రీసర్వేతో భూ సమస్యలకు చెక్

డిప్యూటీ సిఎం నారాయణస్వామి

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్



దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటగా మన రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భావించడం జరిగిందని, దీని ద్వారా వంద సంవత్సరాల క్రితం చేసిన సర్వే కార్యక్రమాలను సరిదిద్దుతూ రీ సర్వే కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించబడుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే. నారాయణస్వామి అన్నారు. జిల్లాలో మొదటి విడత రీ సర్వే పనులు పూర్తి అయిన గ్రామాలకు సంబంధించి జిల్లా స్థాయి కార్యక్రమం నగరంలోని అంబేద్కర్ భవన్లో జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తొలుత జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే. నారాయణస్వామి, రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ మరియు మైనింగ్ శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పార్లమెంటు సభ్యులు రెడ్డప్ప, చిత్తూరు శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భావించి శాశ్వతంగా వారికి భూ హక్కులు కల్పించి సమస్యలు లేకుండా చేయాలని భావించి ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందని ఒక చరిత్ర సష్టించే విధంగా ఈ కార్యక్రమం జరుగుతోందని అన్నారు. రీ సర్వే కమిటీ చైర్మన్ గా ఉన్న మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంతో కతనిక్షయంతో ఈ కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో ఎంతో పారదర్శకంగా నిర్వహించారన్నారు. రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ మరియు మైనింగ్ శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈరోజు చరిత్రలో ఒక సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని, రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లాలో మొదలుపెట్టిన వైయస్సార్ జగనన్న భూ రక్షా - భూహక్కు పథకం చిత్తూరు జిల్లాలో నిర్వహించుకోవడం ఆనందకరమని, గతంలో ఎప్పుడో నిర్వహించిన సర్వే కార్యక్రమాల ద్వారా రికార్డులు సక్రమంగా లేకపోవడంతో రైతన్నలు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారని భావించి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుర్తించారని దేశంలో మొట్టమొదటిసారిగా రీ సర్వే కార్యక్రమాల ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని భావించడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లాలో ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 737 గ్రామాలకు రీ సర్వే కార్యక్రమంలో మొదటి దశ అయిన డ్రోన్ సర్వే పూర్తి అయిందని 134 గ్రామాలకు నేటి నుంచి హక్కు పత్రాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇప్పటివరకు రీ సర్వే అయిన గ్రామాలలో రిజిస్ట్రేషన్ కార్యక్రమం కూడా ఆయా ప్రాంతాలలోనే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. భూ సర్వే తో పాటు గ్రామ కంఠాల సర్వే కూడా నిర్వహించి గహాలకు సంబంధించిన హక్కు పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభానికి ఏర్పాట్లు : జేసీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

జిల్లాలో134 గ్రామాలకు రీ సర్వే ప్రక్రియ పూర్తి అయిందని ఈ గ్రామాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించేలా అన్ని చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ రిజిస్ట్రార్లు, సర్వే అధికారులతో అన్నారు. శుక్రవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ జెడ్పి సీఈవో, సర్వే అధికారులు, రిజిస్ట్రార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయాల పరిధిల లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని భావించడం జరిగిందని, కార్యక్రమం పూర్తి అయిన తర్వాత పూర్తిస్థాయిలో గ్రామ సచివాలయాల పరిధిలోని రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరగాలని అన్నారు. చిత్తూరు జిల్లాలో ఇప్పటివరకు 134 గ్రామాలకు సంబంధించి రి సర్వే ప్రక్రియ పూర్తి అయిందని రీ సర్వే ప్రక్రియ పూర్తి అయిన గ్రామాలలో రిజిస్ట్రేషన్ ప్రారంభం కావాలని అందుకు సిబ్బందికి డిసెంబర్ డిసెంబర్ 02, మూడో తేదీలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాస రావు మాట్లాడుతూ 50 గ్రామాలకు సంబంధించిన డేటాను అప్లోడ్ చేయడం జరిగిందని అందులో కొంతమందికి శిక్షణ కూడా ఇచ్చామన్నారు. ఇప్పటివరకు బైరెడ్డిపల్లి లో ఐదు గ్రామాలు, పలమనేరులో నాలుగు, వీకోటలో రెండు గ్రామాలు, రామకుప్పంలో 12, శాంతిపురంలో 11, గుడిపల్లి లో నాలుగు, కుప్పంలో ఎనిమిది, చిత్తూరు అర్బన్2, చిత్తూరు రూరల్ ఒకటి, బంగారు పాలెం ఒకటి గ్రామాలకు సంబంధించి డేటా అప్లోడ్ కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ విశ్వనాథ్, ఏడి సర్వే కనక ప్రసాద్, ఇతర రిజిస్ట్రార్లు రహంతుల్లా, సత్యనారాయణ, సర్వేశ్వర రెడ్డి, పద్మ శేఖర్ రెడ్డి, వెంకటసుబ్బయ్యలు పాల్గొన్నారు.




'పట్టు' గుట్టు 'పెరుమాళ్' కెరుక

28న పెరుమాళ్ సిల్క్స్ ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

'పట్టు'గుట్టు 'పెరుమాళ్' కెరుక అనే నినాదంతో కాంచిపురం పెరుమాళ్ సిల్క్సను ఈ నెల 28న తిరుపతిలో ప్రారంభించనున్నట్లు ఆ షోరూమ్ అధినేత భయ్యా శ్రీనివాసులు తెలిపారు. స్థానిక వివిమహల్ రోడ్డులోని మెగామెడికల్స్ పక్కన నూతనంగా షోరూం ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా తనను కలిసిన 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ వస్త్ర రంగంలో అనేక ఏళ్ల అనుభవంతో ఇప్పటికే పలు ప్రాంతాల్లో వస్త్ర దుకాణాలను ఏర్పాటు చేశామన్నారు. తెలుగురాష్ట్రాల్లో ఇప్పటికే పలు వస్త్రదుకాణాలను ఏర్పాటు చేసి, వినియోగదారుల మన్ననలను పొందామన్నారు. ఇప్పటి వరకు కుటుంబ సమేతంగా షాపింగ్ చేసేలా వస్త్ర దుకాణాలను ఏర్పాటు చేశామని, పెరుమాల్ సిల్క్సలో కేవలం మహిళలకే ప్రత్యేకంగా వస్త్రదుకాణం ప్రారంభిస్తున్నామన్నారు. దీని ద్వారా మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛగా షాపింగ్ చేసేందుకు పెరుమాళ్ సిల్క్సను నెలకొల్పామన్నారు. సాధారణంగా పెద్ద పెద్ద వస్త్ర దుకాణాల్లో అందరూ నిల్చోని షాపింగ్ చేస్తారు. పెరుమాళ్ సిల్క్స మాత్రం మహిళలు కూర్చోని షాపింగ్ చేసే సౌకర్యం కల్పించామన్నారు. ఇక్కడ రూ.100 నుంచి లక్ష రూపాయలు విలువ చేసే అన్ని రకాల చీరలు లభిస్తాయన్నారు. పెరుమాల్ సిల్క్సలో కొన్ని వేల రకాల చీరలు, 40 నుంచి 50 రకాల బ్రాండ్ల శారీలు లభ్యమవుతాయన్నారు. దీన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 28వ తేదిన తిరుపతిలోని వివి మహల్ రోడ్డులో కాంచిపురం పెరుమాళ్ సిల్క్సను ప్రారంభిస్తున్నామని, ఈ కార్యక్రమానికి గన్నవరం పీఠాధిపతి కమలానంద భారతీస్వామి ముఖ్య అతిథిగా హాజరవుతారని, ఆయనతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.





బాలుకు 'బాల సాహితీ మిత్ర ' పురస్కారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు, కవి, రచయిత, మిమిక్రీ కళాకారుడు కయ్యూరు బాలసుబ్రమణ్యంకు వే ఫౌండేషన్(తిరుపతి) ఆధ్వర్యంలో బాల సాహితీ మిత్ర పురస్కారం లభించింది. బాలు బాలసాహిత్యం సంబంధించి అనేక కవితలు, గేయాలు పుస్తకాలు రాసి బాల సాహిత్యానికి చేస్తున్న కషిని గుర్తిస్తూ ఈ అవార్డును ఇస్తున్నట్టు సంస్థ అధ్యక్షుడు పైడి అంకయ్య అన్నాడు. ఈ కార్యక్రమంలో రమేష్ నాథ్, నారాయణ, దేవరాజులు, సుబ్బారాయుడు పాల్గొన్నారు.

వేద విజ్ఞానంపై సదస్సు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద కళాశాలలో శుక్రవారం వేద విజ్ఞానాన్ని ఆయుర్వేదంతో సమన్వయం చేస్తూ ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఇందులో కష్ణ యజుర్వేదంలోని తైత్తిరీయ అరణ్యకంలో గల అరుణ ప్రశ్న(సూర్యోపనిషత్) అనే అంశంపై ప్రవాస భారతీయులైన శ్రీ అయ్యగారి సీతారామ శర్మ ఉపన్యసించారు. అరుణ ప్రశ్నలో పొందుపరిచిన అనేక ప్రాచీన అంశాలను ఆధునిక శాస్త్రంతో సమన్వయం చేసి, మంత్రార్థాలు వాటి వివరణను క్వాంటం ఫిజిక్స్ తో పోలుస్తూ తెలియజేశారు. తిరుపతి వేద సంస్కృతి సమితి ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ బికె.లలిత, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరం, డాక్టర్ కల్పన, డాక్టర్ పల్లవి పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఇస్రో సైంటిస్టులు శంతను భటావ్డేకర్, ఇస్రో చైర్మన్ వ్యక్తిగత కార్యదర్శి యశోద, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ లు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

ఎంపీ విజయసాయి రెడ్డి ఫోన్ దొరకాలని ప్రార్ధించాను : అయ్యన్న

ఢిల్లీ మద్యం కుంభకోణం, విశాఖ భూ కుంభకోణానికి సంబంధించి ఆధారాలున్న విజయసాయి రెడ్డి ఫోన్ త్వరగా దొరకాలని శ్రీవారిని ప్రార్థించానని టిడిపి నేత అయ్యన్నపాత్రుడు అన్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ విజయ సాయి రెడ్డి ఫోన్ దొరికితే ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆస్తులు జప్తు అవుతాయన్నారు. ఈ దుర్మార్గమైన వైకాపా పాలన నుంచి రాష్ట్రానికి విముక్తిని కలిగించాలని శ్రీవారిని రెండు కోరికలు అడిగినట్లు ఆయన తెలిపారు.

ఆశాలను వేధిస్తే ఉద్యమిస్తాం

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

చిత్తూరు జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ ఐదో జిల్లా మహాసభలు గంగ అధ్యక్షతన గురు, శుక్రవారాల్లో రెండు రోజుల పాటు జరిగాయి. అధ్యక్షురాలుగా కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శిగా టి.గంగ, కోశాధికారిగా టి.పద్మ, 15 మంది కమిటీ సభ్యులతో నూతన కమిటి ఎన్నికయ్యింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి మాట్లాడుతూ ఆశా కార్మికులను చిత్తూరు జిల్లాలో వేధిస్తున్నారని, మానుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడిన ఆశా కార్మికుల పట్ల చిన్నచూపు చూడటం తగదన్నారు. ప్రధానమంత్రి దగ్గర నుంచి కిందిస్థాయి డాక్టర్ల వరకు కరోనా సమయంలో ఆశా కార్మికులను ఉత్తుత్తి మాటలతో గొప్పగా పొగిడారని, అయితే వీరు సమస్యలను పరిష్కారం చేయడంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. సేవలందించే ఆశాలపై వేధింపులు ఏంటని ప్రశ్నించారు. ఒంగోలు జిల్లాలో ఆశా కార్మికురాలిపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన వారిపై ఇప్పటివరకూ చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. కనీసం ఆ కుటుంబాన్ని ఆదుకోవడంలోనూ ప్రభుత్వం చొరవ చూపకపోవడం సిగ్గుచేటన్నారు. ఆశా కార్యకర్తలంతా చందాలు వసూలు చేసి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్నామని చెప్పారు. సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యర్వులు వాడా గంగరాజు, పి.చైతన్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వలన ఆశా కార్మికుల వేతనాలు పెరగడం లేదన్నారు. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పలమనేరులో అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో తొలగించిన కార్మికురాలిని వెంటనే పనిలోకి తీసుకోవాలన్నారు. వేధింపులు కొనసాగిస్తే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అధ్యక్ష కార్యదర్శులుగా కృష్ణవేణి, గంగ



29న ప్రత్యేక ప్రతిభావంతులకు వాహనాలు పంపిణీ

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

జిల్లాలోని దివ్యాంగులకు సంబంధించి మోటరైజ్డ్ వాహనాల పంపిణీ కోసం ఈనెల 29న దివ్యాంగుల కార్యాలయం వద్ద ఎంపిక నిర్వహించనున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ .వెంకటేశ్వర్ అన్నారు. జిల్లాలో ఈ వాహనాల కోసం 198 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని 70 వాహనాలను మంజూరు చేశారని ఒక్కో నియోజకవర్గానికి 10 వాహనాలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని, అందులో ఒక్కో నియోజకవర్గానికి ఐదుగురు మహిళలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అదేవిధంగా ప్రధానంగా విద్యనభ్యసించే వారికి ప్రాధాన్యత ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ అన్నారు. ఈనెల 29వ తేదీన జరిగే ఎంపిక ప్రక్రియలో ఇద్దరు ఆర్థోపెడిక్ డాక్టర్లు, ఒక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తప్పనిసరిగా ఉండి ఎంపిక కార్యక్రమం నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అన్నారు. డిసెంబర్ మూడో తేదీన మంత్రివర్యుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఎంపిక కార్యక్రమం పారదర్శకంగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి దివ్యాంగుల శాఖ శ్రీనివాసులు, డిఆర్డిఏ పిడి తులసి, ఐసిడిఎస్ పిడి నాగ శైలజ, రవాణా శాఖ ఏవో మురళి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ సెల్వరాజ్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్ :

మండల విద్యాశాఖ అధికారులకు జీవో నెంబర్ 180 ప్రకారం డిడిఓ అధికారాలను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా మండల విద్యాశాఖ అధికారి సెల్వ రాజును ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్తార్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి ప్రతాప్ కుమార్ , కష్ణా మూర్తి , విజయలక్ష్మీ పాల్గొన్నారు. .

మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి : జడ్జి కరుణకుమార్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

భారత రాజ్యాంగం మహిళలకు అనేకమైన చట్టాలు, హక్కులు కల్పించిందని, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక డిఆర్డిఏ సమావేశం నందు రాష్ట్ర మహిళ కమీషన్ సభ్యరాలు గజ్జల లక్ష్మి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కర్నూల్ రీజనల్ ఆర్గనైజర్ శైలజా రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారిని నాగ శైలజ, జెడ్పి స్త్రీ శిశు సంక్షేమ కమిటీ చైర్మన్ భారతి, దిశ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగ సౌజన్య లతో కలిసి పని ప్రదేశాల్లో మహిళల పై లైంగిక, వేధింపుల నిరోధం, నిషేధం, పరిహారం పై అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, స్వచ్ఛంద సంస్థ మహిళలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహిళల రక్షణ, భద్రతపై అనేకమైనటు వంటి హక్కులు, చట్టాలను కల్పించిందని, ఆ హక్కులు, చట్టాల పై మహిళలు పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. చట్టాల ద్వారా వచ్చిన మార్పుల వల్ల మహిళలకు ఆస్తిలో సమాన హక్కు వచ్చిందన్నారు. పురుషులతో సమానంగా మహిళలుకు ఆస్తిలో సమాన హక్కును రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. పురుషులు, మహిళలుని భేదం లేకుండా సమాన పనికి - సమాన వేతనం కల్పించిందని తెలిపారు. దిశ యాప్ కి సంబంధించి నెట్ వర్క్ లేని చోటు కూడా దిశ యాప్ పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆటోలు, ప్రైవేట్ ట్యాక్సీ లలో నావిగేషన్ సిస్టం ఏర్పాటు చేయాలని, అప్పుడే మహిళలపై అత్యాచారాలు వేధింపులు తగ్గుతాయని తెలిపారు.



రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి, మహిళలకు రక్షణ కవచంగా దిశ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, ప్రతి మహిళ తన వద్ద ఉన్న సెల్ ఫోన్ లో దిశ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. మీకు ఎక్కడైనా వేధింపులకు గురవుతున్న సమయంలో మీ సెల్ ఫోను మూడుసార్లు అలా అలా ఊపించిన ఎడల సమీపంలో పోలీస్ స్టేషన్ మీ సమాచారం చేరుతుందని, అప్పుడే మిమ్మల్ని మీరు రక్షించుకున్న వారు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ కర్నూల్ రీజనల్ ఆర్గనైజర్ శైలజా రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఎక్కడైనా వేధింపులకు గురైతే వెంటనే సంబంధిత అధికారుల ముందుకు ధైర్యంగా వెళ్లి తెలియజేయాలన్నారు.

నేడు గడపగడపకు మన ప్రభుత్వం

ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం

ప్రజాశక్తి - వెదురుకుప్పం : మండలంలోని ఆళ్ళమడుగు పంచాయతీ నాగార్జున కాలనీ వడ్డీ ఇండ్లలో శనివారం మధ్యాహ్నం 2:00గంటలకు "గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం" జరుగుతున్నట్లు స్థానిక సర్పంచ్ నవనీత మీడియాకు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమం సర్పంచ్ నవనీత (కామసాని దామోదర్ రెడ్డి)ల ఆధ్వర్యంలో జరుగుతుందని చెప్పారు. వెదురుకుప్పం మండలం వైఎస్సీ కుటుంబ సభ్యులు, ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీల సర్పంచులు, వైస్ సర్పంచులు మండల స్థాయి వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, సింగిల్ విండో అధ్యక్షులు డైరెక్టర్లు, అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

ఆర్డీవో సుజన

ప్రజాశక్తి - పాలసముద్రం: మండల పరిధిలో రైతుల నుండి రెవిన్యూ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని నగిరి డివిజన్ ఆర్డీఓ సుజనా తెలిపారు. శుక్రవారం పాలసముద్రం రెవిన్యూ కార్యాలయాన్ని ఆయనే సందర్శించారు,



రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతున్న ఆర్డీఓ సుజన

రెవిన్యూ సిబ్బందులతో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ భూముల ఆక్రమించుకుండా చూడాలని తెలిపారు. గ్రామ సచివాలయంలో రైతు వద్ద నుంచి వచ్చిన సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. తహశీల్దార్ మండల పరిధిలోని ఆర్కెపేట, గ్రామ సచివాలయంలో రెకార్డులను పరిశీలించాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మధు బాబు, కిషోర్, వీఆర్వోలు శ్రీనివాసులు, శంకర్, తంగరాజ్, సాదు పాల్గొన్నారు.

గ్రామసభ ద్వారా సమగ్ర నివేదిక ఏర్పాటు



ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి : మండలంలోని ఎం. కొత్తూరు పంచాయతీ లో 2023- 24 సంవత్సరానికి సంబంధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొత్త పనుల కోసం పంచాయతీ పరిధిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రమోహన్ అలియాస్ రాజారెడ్డి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో రాబోయే సం. రాజికి పనులు నివేదికపై పంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉండే పనులను సభ మూలంగా తెలియపరుస్తూ ప్రణాళిక తయారు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్క రైతు పనికి సంబంధించినవి అన్ని తెలియపరిచి లబ్ధి పొందేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వార్డ్ మెంబర్లు, టెక్నికల్ అసిస్టెంట్ పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ పరిధిలోని గ్రామస్తులు పాల్గొన్నారు

విత్తనశుద్ధితో అధిక లాభాలు

వ్యవసాయ అధికారిణి సుధారాణి



ప్రజాశక్తి-రొంపిచెర్ల: విత్తన శుద్ధి ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని వ్యవసాయ అధికారిణి సుధారాణి అన్నారు. రొంపిచెర్ల మండలంలోని బోడిపాటివారి పల్లె పంచాయతీలో శుక్రవారం రైతులకు విత్తన శుద్ధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట సాగుకు ముందు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. విత్తన శుద్ధి చేయడం వల్ల రైతులకు సాగు చేసిన పంట ద్వారా లాభాలు పొందుతారని అన్నారు. విత్తన శుద్ధి చేయడం వల్ల అగ్గి తెగులు, బ్యాక్టీరియా ఆకు ముడత తెగులు, పాము పొడ తెగులు, ఆకుమచ్చ తెగులు పంటకు రాకుండా ఉంటాయని అని అన్నారు. విత్తన శుద్ధి చేసే విధానాన్ని గురించి రైతులకు ప్రదర్శించారు. వెంకటరమణ నాయక్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వ్యాయామ విద్యా పితామహుని జయంతి



ప్రజాశక్తి-కార్వేటినగరం :ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్వేటినగరంలో వ్యాయామ విద్య అధ్యాపక శాఖ ఆధ్వర్యంలో భారతదేశ వ్యాయామ విద్యా పితామహుడు హెచ్.సి. బక్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్. పి. వేంకటేశ్ పూజారి మాట్లాడుతూ భావి భారత పౌరులు శారీరక, మానసిక ఆరోగ్యాలను అభివృద్ధి చేసుకోవాలంటే వ్యాయామ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనాలని, విద్యార్థులకు సూచన చేశారు. వ్యాయామ విద్య అధ్యాపకులు జోగి ప్రసాద్ మాట్లాడుతూ విజ్ఞానంతో కూడిన భౌతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ చక్కని ఆరోగ్యకర జీవితాన్ని పొందాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ధనంజయ రెడ్డి, విష్ణుప్రియ, రాజశేఖర్ ఇతర బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులు ఇష్టపడి చదవాలి



దుప్పట్లను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి -పాలసముద్రం: ప్రభుత్వ బీసీ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని జెడ్పీటీసీ సభ్యులు అన్నలగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని వెంగళ్ రాజ్ కుప్పం బాలికల బీసీ హాస్టల్లో ప్రభుత్వం పంపిణీ చేసిన దుప్పట్లను సర్పంచ్ లిల్లీ సమక్షంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యులు అన్నలగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువు కోసం ప్రభుత్వం హాస్టల్లో విద్యార్థులు చదువుకునేందుకు ఎన్నో మౌలిక సదుపాయాలు అమలు చేస్తున్నారని తెలిపారు. హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి పౌష్టికాహారం, రోజుకొక మెనూ, చిక్కి అమలు చేస్తున్నారు, హాస్టల్ వార్డెన్ కోటేశ్వర, గోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప

జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి



ప్రజాశక్తి -బంగారుపాళ్యం: అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జమ్మా మసీద్ సమీపంలో ఆధ్వర్యంలో కిషోర్ కుమార్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టి ఆదుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, సునీల్, తనీష్ పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించడమే జగనన్న లక్ష్యం

డిప్యూటీ సీఎం నారాయణస్వామి



ప్రజాశక్తి - ఎస్ఆర్పురం : గ్రామీణ ప్రాంతాలలో పేదలందరికీ మౌలిక వసతులను కల్పించడమే జగనన్న లక్ష్యమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని పద్మాపురం హెచ్ డబ్ల్యు డి ఆర్ పురం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మాపురం హెచ్ డబ్ల్యులో డిప్యూటీ సిఎం కులాలకు మతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. గత ప్రభుత్వం దళితవాడలోని బీసీ కాలనీలో మౌలిక వసతులపై శ్రద్ధ చూపేది కాదని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే దళితవాడలో బీసీ కాలనీలో మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు అందరికి అందుతున్నాయా అనే విషయాన్ని ఆరా తీశారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి, స్థానిక సర్పంచ్ భాస్కర్ నాయుడు, వైసీపీ నాయకులు జనార్ధన్, ఎంపీడీవో కృష్ణయ్య, ఎస్ఐ షేక్షావలి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి

ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

ప్రజాశక్తి -యాదమరి: సచివాలయ సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని, ప్రజలకు జవాబుదారితనంగా వ్యవహరించాలని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంఎస్ బాబు కోరారు. శుక్రవారం కోడిగుట్ట హరిజనవాడలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సచివాలయ సిబ్బంది అధికారులతో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు ప్రజా సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. జగనన్న హౌసింగ్ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా ఇండ్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నవరత్నాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మీ ధనంజయ రెడ్డి, మండల అధ్యక్షుడు సురేష్, ఉపాధ్యక్షులు హరినారాయణ రెడ్డి రవీంద్ర, మాజీసర్పంచుల సంఘం అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, జెడ్పిటిసి కోనాపల్లి మనోహర్ , సర్పంచులు రమేశ్, జెకె రవి, తాసిల్దార్ చిట్టిబాబు, మండల అభివృద్ధి అధికారి శివరాజ్, ఎస్సై సుమన్, ఎంఈఓ రుక్మిణి, ఏపీఎం కల్పలత రెడ్డి, ఏపీఓ కవిత, హౌసింగ్ ఎఈ శ్రీనివాసులు, విద్యుత్ శాఖ ఏఈ గుర్రప్ప, డబ్ల్యూ ఎస్ నవీన్, పంచాయతీరాజ్ ఎఈ జయచంద్ర రెడ్డి, ఏఈలు, అన్ని శాఖలమండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, సర్పంచులు, ఎంపిటీసీలు, వైసీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

లింగ వివక్షత వద్దు..సమానత్వమే ముద్దు..



ప్రజాశక్తి-సోమల: లింగ వివక్షత వద్దు సమానత్వమే ముద్దు అంటూ మండల కేంద్రమైన సదుం పురవీధులలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఏపీఎం హరిప్రసాద్ మాట్లాడుతూ ఆడపిల్లలపై అత్యాచారాలు, మహిళలపై లైంగిక వేధింపులు, బాలికల అక్రమ రవాణా అరికట్టాలన్నారు. బాలికలకు ఉత్తమమైన విద్యను అందించాలని, ఆడపిల్లలను మగ పిల్లలను సమానంగా చూడాలన్నారు. పని ప్రదేశాలలో మహిళలను గౌరవించాలని తెలియజేసారు. ర్యాలీలో మహిళా సంఘ సభ్యులు, సంఘమిత్రలు, సిసిలు మధుసూదన్ రెడ్డి, భాను కుమార్, రమేష్ బాబు, సుజాత పాల్గొన్నారు.

లింగ వివక్షత లేని సమాజాన్ని సృష్టించేందుకు విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సోమల ఇన్ఛార్జి ఎస్ఐ మారుతి అన్నారు. శుక్రవారం మండలంలోని నంజంపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కుసుమాంబ, పాఠశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కదులుతున్న తాడేపల్లి కూసాలు

రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో నుంచి తప్పించుకోవడానికి ఎంపీ విజయసాయిరెడ్డి క్రిమినల్ తెలివితేటలతో మొబైల్ ఫోన్ చోరీకి గురైందని నాటకాలు ఆడుతున్నారని అయితే ఈ స్కామ్‌లో తాడేపల్లి ప్యాలెస్ కూసాలు కదులుతున్నాయని రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆరోపించారు. గంగాధరనెల్లూరు మండల టిడిపి కార్యాలయంలో శుక్రవారం పలువురు టిడిపి నేతలు కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో పట్టుబడ్డ శరత్ చంద్రారెడ్డికి ఎంపీ విజయసాయిరెడ్డి చాలా దగ్గర బంధువన్నారు. అయితే లావాదేవీల వివరాల గురించి ఎక్కడ ఈడీ అధికారులు పట్టుకుంటారని అనుమానంతో విజయసాయిరెడ్డి తన మొబైల్ ఫోన్ చోరీకి గురైందని డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు బయటకు రావాలంటే ఈడీ అధికారులు విజయ్ సాయి రెడ్డిని ఇంట్రాగేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్వామిదాస్, గుండయ్య , దేవసుందరం, సుధాకర్, కుప్పయ్య, నాగరాజు, బుజ్జి బాబు, జాన్, కమల్, శంకర్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను అన్ని విధాలా ఆదుకోవాలి

జిల్లా సిఐటియు సభ్యులు సురేంద్ర



ప్రజాశక్తి -బంగారుపాళ్యం: పారిశుధ్య కార్మికులను అన్ని విధాలా ఆదుకోవాలని జిల్లా సిఐటియు సభ్యులు కాంచీవరం సురేంద్ర అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ వద్ద పారిశుధ్య కార్మికుల సమావేశం మండల అధ్యక్షులు మధు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు చాలీచాలని జీతాలు అందిస్తున్నారని సక్రమమైన సౌకర్యాలు, విధులు చేపట్టేటప్పుడు సక్రమమైన సౌకర్యాలు ఏర్పాటు చేయడం లేదని గ్రామాల్లో పరిశుభ్రం చేసేందుకు పారిశుధ్య కార్మికులు ఎనలేని సేవలు చేస్తున్నారని వారిని ప్రభుత్వాలు గుర్తించలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి బంగారు మురళి, పారిశుధ్య కార్మికులు పోన్‌మనీ, బాలాజీ, సుబ్రహ్మణ్యం, మొగిలి అమ్మ, చిట్టెమ్మ, కృష్ణమూర్తి, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అన్నక్యాంటీన్లో 50వ రోజు అన్నదానం

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: మండల కేంద్రంలోని గంగాధర నెల్లూరు అన్న క్యాంటీన్లో 50వ రోజు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని మహాదేవ మంగళం పంచాయతీ కుమ్మరోళ్ల ఊరుకు చెందిన రుషేంద్రబాబు నాయుడుకు పుట్టినరోజు అలాగే ఎస్.ఆర్.పురం మండలం కటికపల్లెకు చెందిన గౌతమి, చైతన్యల పెళ్లిరోజు పురస్కరించుకొని శుక్ర వారం అన్న క్యాంటీన్లో టిడిపి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణ నాయుడు, అన్నదాత రుషేంద్ర బాబు నాయుడు, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ కలిసి పేదలు 200 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జ్యోతి రెడ్డి, ప్రభాకర్ నాయుడు, రవినాయుడు, మోహన్ నాయుడు, స్వామిదాస్, దేవ సుందరం, బుజ్జిబాబు, పాల్గొన్నారు.

మహిళా వర్సిటీ రిజిస్ట్రార్‌కి అభినందనలు



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా ఆచార్య డీఎం. మమతకు ఆరు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్నారు. 2016 నవంబర్ 24న ఆమె రిజిస్ట్రార్‌గా నియమితులయ్యారు. ఆరు సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా శుక్రవారం వర్సిటీ వీసీ డి.జమున, లీగల్ ఆఫీసర్ దేవిరెడ్డి భాస్కర రెడ్డిలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున మాట్లాడుతూ పరిపాలనలో సహకారం, ఆలోచన విధానాలు వర్సిటీ అభివృద్ధిలో కీలకమన్నారు. వర్సిటీలోని అధ్యాపకులు, పరిశోధకులు రిజిస్టర్ ఆచార్య డిఎం మమతకు అభినందనలు తెలిపారు.

వేదాలలో భౌతిక శాస్త్రానికి ఎంతో ప్రాముఖ్యత

రచయిత సీతారాం

ప్రజాశక్తి - క్యాంపస్ : భారతదేశంలోని వేదాలలో, వేద మంత్రాలలో గొప్ప శక్తి దాగి ఉందని, వేదాలలో భౌతిక శాస్త్రానికి సంబంధించిన అంశాలతో క్రోడీకరిస్తూ 'ది సైన్స్ ఆఫ్ అరుణ ప్రశ్న' అనే పుస్తకాన్ని తాను రచించినట్లు అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న రచయిత సీతారాం పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం "ది సైన్స్ ఆఫ్ అరుణ ప్రశ్న" అనే పుస్తక సమీక్ష సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మహాదేవమ్మ మాట్లాడుతూ భారతీయ పట్టుకొమ్మలైన వేదాలు విజ్ఞాన భాండాగారాలన్నారు. వేదాలలో నిక్షిప్తమైన అమూల్యమైన అంశాలపై విద్యార్థినీలు అవగాహన కలిగి ఉండాలన్నారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ కృష్ణవేణి, అధ్యాపకులు కస్తూరి, గురువారెడ్డి, అన్నమ్మ, కామర్స్ అధ్యాపకులు సునీత, అన్నపూర్ణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ఉషారాణి, స్వర్ణలత, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఎస్‌పిఎంవివిలో సైకిల్ పాయింట్



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఎస్‌పిఎంవివి సైకిల్ పాయింట్‌ను యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున, కుల సచివులు డిఎం మమత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య జమున మాట్లాడుతూ ఎస్‌పిఎంవివి ఉత్తమ అభ్యాసాలలో ఇది ఒకటి అన్నారు. ఈ కార్యక్రమం జి.సారా సరోజినీ హెచ్ఓడి, ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ డైరెక్టర్ ఆఫ్ వెల్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగింది. వివిధ స్కూల్స్ డీన్‌లు, హెచ్ఓడీస్, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మామిడి రైతుల అవగాహన సదస్సు

హార్టికల్చర్ అధికారిణి సంతోషి కుమారి

ప్రజాశక్తి-సోమల : మండల కేంద్రమైన సోమల మండల అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు మామిడి రైతులకు ఒక్కరోజు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని హార్టికల్చర్ అధికారిణి సంతోషి కుమారి ఓ ప్రకటనలో తెలిపారు. మామిడి పూత దశలో తీసుకోవలసిన జాగ్రత్తలపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని మండలంలోని మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చెరుకు ట్రాక్టర్ బోల్తా

తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి -ఎస్ఆర్పురం: చెరుకు ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన మండలంలో జరిగింది. స్థానికుల కథనం మేరకు మండలంలోని కొత్తపల్లి మిట్ట చర్చి స్కూల్ సమీపాన చిత్తూరు -పుత్తూరు జాతీయ రహదారిపై కొత్తపల్లి నుండి సానా కుప్పం ఎస్ఎన్‌జి షుగర్ ఫ్యాక్టరీకి చెరుకు తీసుకువెళ్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఆ సమయంలో రోడ్డు మీద జన సంచారం లేనందువలన స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రాథమిక కేంద్రాన్ని సందర్శించిన ఎన్‌యుహెచ్ఒ



ప్రజాశక్తి - ఎస్ఆర్పురం : మండల కేంద్రమైన ఎస్ఆర్పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్యుహెచ్ఓ డాక్టర్ రమాదేవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ పల్లవి ఆధ్వర్యంలో గర్భిణులు, ఊపిరి సంబంధిత వ్యాధులు లెప్రసీ రక్తహీనతపై ఏఎన్ఎంలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ప్రాథమిక కేంద్ర వైద్య సిబ్బంది, తదితరలు పాల్గొన్నారు.

టెంకాయ చెట్లలో తెల్ల దోమ నివారణ చర్యలు

అవగాహన కల్పించిన జిల్లా ఉద్యానవన శాఖ

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి : కొబ్బరి తోటల్లో తెల్ల దోమ, నల్ల ముట్టే పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, వాటి నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి డాక్టర్ డి మధు సూధన రెడ్డి, ప్రొఫెసర్, హెడ్‌కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ డా,, రామయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని దేవదొడ్డి గ్రామంలో కొబ్బరి తోటలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు.

బీసీహాస్టల్‌ను సందర్శించిన టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - పలమనేరు: తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టిఎన్ఎస్ఎఫ్ తలపెట్టిన 'సంక్షేమ హాస్టల్లో పోరుబాట' కార్యక్రమంలో భాగంగా పలమనేరు పట్టణంలోని స్థానిక వెనుకబడిన తరగతులకు సంబంధించి బిసి హాస్టల్‌ను టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హాస్టల్‌ను శుక్రవారం సందర్శించారు. హాస్టల్లో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని క్షేత్రస్థాయిలో హాస్టల్ సమస్యలను పరిక్షిస్తామని హామీ ఇచ్చారు. పలమనేరు టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు మురళి, పట్టణ అధ్యక్షుడు నదీమ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రిప్ పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి - గుడిపల్లి : మండలంలో 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులందరూ కూడా 10 శాతం మాత్రమే రైతుల వాటాగా చెల్లించి 90శాతం రాయితీ ద్వారా, ఐదు ఎకరాల కన్నా ఎక్కువ పొలం ఉన్న రైతులు 70 శాతం రాయతీ తో డ్రిప్ పరికరాలు, ప్రభుత్వం ద్వారా ధ్రువీకరించిన కంపెనీల ద్వారా పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. మండలంలో సంగనగపల్లి, మిట్టూరు, ఇరిసిగానిపల్లిలో ప్రభుత్వం రాయితీ ద్వారా అందచేసిన డ్రిప్ పరికరాలు ఎంపీపీ, జెడ్పీటీసీ, పీఏసీఎస్ ఛైర్మన్, సర్పంచ్, ఎంపిటిసిల ద్వారా రైతులకు అందజేశారు. అనంతరం డ్రిప్పు పరికరాల నాణ్యతను పరిశీలించారు. గుడుపల్లి ఎంపీపీ వరలక్ష్మి గోపి, జెడ్పిటిసి కృష్ణమూర్తి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ కృష్ణమూర్తి, స్థానిక సర్పంచ్ చంద్రాయన్, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు, రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

గడ్డి కత్తిరించు యంత్రాలు...

ప్రజాశక్తి-సోమల: ఎనిమిది మంది రైతులకు గడ్డి కత్తిరించే యంత్రాలను పశు వైద్య కార్యాలయంలో శుక్రవారం ప్రజా ప్రతినిధులు, పశు వైద్యాధికారుల సమక్షంలో పంపిణీ చేశారు. ఎంపీపీ ఈశ్వరయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు నాగేశ్వరరావు, అమాస మోహన్, వైస్ ఎంపీపీ ప్రభాకర్, వరదం వెంకటరమణ ,వైద్యాధి కారిణి చందన ప్రియ పశువైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు డీఎస్పీ చర్యలు

ప్రజాశక్తి-గూడూరు రూరల్: పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య పెరిగిపోతున్న విషయం తెలిసిందే. శుక్రవారం గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి స్థానిక టవర్ క్లాక్ సెంటర్ వద్ద ట్రాఫిక్ పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట గూడూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దశరథ రామారావు కూడా ఉన్నారు.

ఎన్ఎస్ఎస్ క్యాడెట్ల శ్రమదానం

ప్రజాశక్తి-గుడుపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంలో "పునీత్ సాగర్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా వర్శిటీ ఎన్‌సీసీ క్యాడెట్ల ఆధ్వర్యంలో క్యాంపస్ పరిసరాలు, లోటస్ పాండ్ పరిసరాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాలను శుభ్రం చేశారు. శుక్రవారం వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రెక్టార్ ఆచార్య టి.అనురాధ, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఎన్.మాధవనాయుడులు ఎన్‌సీసీ విద్యార్థులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ... పునీత్ సాగర్ అభియాశ్రీన్‌పై అవగాహన పరచాల్సిన బాధ్యత ఎన్‌సీసీ క్యాడెట్‌లపై ఉందన్నారు. రెక్టార్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... పునీత్ సాగర్ అభియాన్‌లో భాగంగా ఎన్‌సీసీ క్యాడెట్ల ద్వారా వారివారి గ్రామాల్లో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ సీటీవో డా.ఎమ్.ప్రసాద్‌నాయక్, మణివేల్‌తో పాటు వర్శిటీ ఎన్‌సీసీ క్యాడెట్లు బోధనా బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ప్రాజెక్టును మార్చడం మానుకోవాలి

అంగన్‌వాడీ మండల అధ్యక్షురాలు వరలక్ష్మి



ప్రజాశక్తి -బంగారుపాళ్యం : ఐసిడిఎస్ బంగారుపాళ్యం ప్రాజెక్టును పలమ నేరుకు బదిలీ చేయడం మానుకోవాలని అంగన్‌వాడి మండల అధ్యక్షురాలు వరలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ముప్పై నాలుగు సంవత్సరాలుగా ఐసిడిఎస్‌లో బంగారుపాళ్యం పరిధిలో తవనంపల్లి, బంగారుపాల్యం, ఐరాల మండలాలు విధులు చేపడుతున్నాయని అన్నారు. బంగారుపాళ్యం ప్రాజెక్టును పలమనేరుకు బదిలీ చేయడం వలన ఇక్కడ ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు భారీగా నష్టపోతారని ఈ ప్రాజెక్టును ఇక్కడే కొనసాగే విధంగా చేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ బెన్ రాజ్ కు వినతి పత్రం ఇచ్చారు. స్పందించిన తహశీల్దారు జిల్లా అధికారులకు నివేదిక పంపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల నాడి తెలుసుకోండి : ఎంపీ రెడ్డప్ప

ప్రజాశక్తి -బంగారుపాళ్యం : ప్రజల నాడి తెలుసుకోవాలని ఎంపీ రెడ్డప్ప అన్నారు. శుక్రవారం మండలంలోని మొగిలి వెంకటగిరి గ్రామంలోని వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి స్వగృహంలో కార్యకర్తలతో సమావేశం జరిగింది.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతుండడం పట్ల గ్రామంలో సర్వే చేపట్టాలన్నారు. సంక్షేమ ఫలాల్లో ఏవైనా తప్పులు ఉన్నా వాటిని తెలుసుకోవాలన్నారు. మండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో వైసిపి పట్ల మంచి అభిప్రాయం ఉందని గ్రామాల్లోని సంక్షేమ ఫలాలకు అర్హత ఉన్న వారికి ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. సర్పంచులు దీప్తి శిరీష్ రెడ్డి, వాణి ప్రియ, కో -ఆప్షన్ మెంబర్ ఫిరోజ్ అహ్మద్, మాజీ సర్పంచులు తులసి రెడ్డి, దొరస్వామి, శరత్ రెడ్డి, కృష్ణమూర్తి ప్రకాష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

డ్రమ్ సీడర్‌తో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: డ్రమ్ సీడర్‌తో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారిణి హేమలత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నూరు గ్రామంలోని రైతు ప్రసాద్ పొలంలో డ్రమ్ సీడర్ ద్వారా వరి విత్తడం జరిగింది. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ డ్రమ్ సీడర్ ద్వారా వరి విత్తనం విత్తడానికి ప్రధాన పొలాన్ని రెండు సార్లు దుక్కి చేసుకుని, నీటిని మొత్తం తీసివేసి బాగా చదును చేసుకోవాలన్నారు. వరి విత్తనాన్ని 24 గంటల గోనెసంచెలో కట్టి 12నుంచి 16 గంటల పాటు నీడలో ఆరబెట్టాలని సూచించారు. డ్రమ్ సీడర్లో విత్తనాన్ని ముప్పావు వంతు సమానంగా వేసుకుని డ్రమ్ సీడర్‌తో విత్తాలని పేర్కొన్నారు. విత్తిన మూడు నుంచి నాలుగు రోజుల పాటు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని చెప్పారు. విత్తనం కొద్దిగా మొలక వచ్చేలా చూసుకోవాలని తెలిపారు. ఇలాంటి డ్రమ్ సీడర్ పద్ధతిని పాటించినట్లయితే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందవచ్చని అన్నారు. ఏఈవోలు: గాయత్రి, హేమాద్రి, మునిక్రిష్ణ రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు మోహన్ రామ్‌కు పురస్కారం



ప్రజాశక్తి- వీకోట : ప్రభుత్వ ఉపాధ్యాయులచే రూపొందించ బడిన బాల సాహిత్యం కవితలు గేయాల పుస్తకం ఉషాకిరణాలులో భాగస్వాములై తన కవిత పటిమతో చూపిన ప్రతిభకు గాను తిరుపతి వే ఫౌండేషన్ వారు వీకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన మోహన్ రామ్‌కు బాల సాహితి మిత్ర పురస్కారాన్ని అందజేశారు. వికోట మండలం పాముగానిపల్లి ఉన్నత పాఠశాల జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు మోహన్‌రామ్ రచించిన కవితలు, రచనలు, గేయాలను, ఉషా కిరణాలు పుస్తకంలో ముద్రించేందుకు ఎంపిక చేశారు. దాదాపు 130 మంది ఉపాధ్యాయులు పోటీ పడగా వాటిలో కొన్నిటిని ఎంపిక చేసి పుస్తక రూపంలో ప్రచురించినట్లు మోహన్ రామ్ తెలిపారు. పాముగానపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మోహన్ రామ్‌కు అభినందనలు తెలియజేశారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన అవసరం

ప్రజాశక్తి -పులిచెర్ల : పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన ఉండాలని తిరుపతి రోటరీ క్లబ్ అధ్యక్షులు కేవీ చలపతి, ఎంఇఓ సిద్ధరామయ్య తెలిపారు. పులిచెర్ల, మంగలంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం తిరుపతి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కేవీ చలపతి, సిద్ధరామయ్య మాట్లాడుతూ వ్యర్థ పదార్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థి దశలోనే అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. రోటరీ క్లబ్ నిర్వహకులు లక్ష్మీపతి, రెడ్డెప్పరెడ్డి, సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్, హెచ్ఎం సూర్య నారాయణ, గిరిప్రసాద్, పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు పార్థసారథి నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

గణేష్ కుటుంబం ఏమైంది?

మాజీ ఛైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి టౌన్ బ్యాంక్‌లో గతంలో అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు సముచిత ప్రాధాన్యం గుర్తింపు ఇచ్చామని, నేడు టౌన్ బ్యాంకు చైర్మన్‌గా నియమితుడైన కేతం జయచంద్ర రెడ్డి వేధింపులతో బ్యాంకు ఉద్యోగులు భయపడి పోతున్నారని టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టౌన్ బ్యాంకులో చైర్మన్ జయచంద్రారెడ్డికి డ్రైవర్‌గా పనిచేస్తున్న గణేష్ రాత్రికి రాత్రి కుటుంబంతో సహా వెళ్లిపోయాడని చెబుతున్నారని, కానీ గణేష్ వెళ్లిపోయాడా లేక అంతమొందించారా అని అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. వెంటనే ఈ ఘటనపై పోలీసు విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర టిడిపి అధ్యక్షులు చిన్నబాబు, రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, మునిశేఖర్ రాయల్, రామ్మూర్తి రాయల్, కరాటే చంద్ర, వాళముని, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.